క్లుప్తంగా

అవసరం మేరకే యూరియా వాడాలి

అయిజ: రైతులు అవసరం మేరకే యూరియా వాడాలని మండల వ్యవసాయ అధికారి జనార్ధన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూరియాలో 46 శాతం నత్రజని కలిగిన అత్యంత శక్తివంతమైన ఎరువు అని తెలిపారు. మండల పరిధిలో యూరియా వినియోగం ఎక్కువగా ఉందని, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు యూరియా వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



శాంతినగర్: వడ్డేపల్లికి చెందిన సాయిచరణ్‌రెడ్డి తాత మృతి చెందారన్న తెలుసుకున్న ఎమ్మెల్యే విజయుడు ఆయన మృతదేహానికి శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలియజేశారు.

సీఐటీయూ విరాళాల సేకరణ

గద్వాలటౌన్: అమెరికా నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు కార్మిక వర్గం అండగా నిలబడాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో వ్యాపారులు, ఉద్యోగులు, ప్రజల నుంచి స్వచ్ఛంద విరాళాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో ఏ కార్మికుడు కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఉప్పేర్ నర్సింహ, తిమ్మప్ప, వెంకట్రామయ్య, రఘు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ లేని బస్సుతో ఇబ్బందులు



అయిజ: మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంగ్లిష్ మీడియం స్కూల్‌కు చెందిన బస్సు రోడ్డుపై ఆగిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారు. శుక్రవారం మండలంలోని ఎక్లాస్‌పురం గ్రామ సమీపంలో బస్సు బెల్టు తెగిపోవడంతో రోడ్డుపై బస్సు నిలిచిపోయింది. దీంతో బస్సులో ఉన్న విద్యార్థులు అవస్థలు పడ్డారు. ఫిట్‌నెస్‌లేని బస్సులతో పిల్లల ప్రాణాలతో చెలగాటాలాడొద్దని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

నేడు చుక్క బోనం ఉత్సవం

గద్వాలన్యూటౌన్: మండల పరిధిలోని అనంతాపురం గ్రామంలో శ్రీ చౌడేశ్వరీదేవీ ఆలయంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం చుక్క బోనం ఉత్సవం నిర్వహిస్తున్నట్లు తొగట వీరసేవా సంఘం అధ్యక్షుడు పెద్దిబాబు, ఉపాధ్యక్షుడు బత్తుల రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవంలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఉత్సవాల్లో తొగట వీర క్షత్రియులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు



అయిజ: మండలంలోని సంకాపుర స్టేజి సమీపంలో రాయచూర్ రోడ్డుపై విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొని పొలాల్లోకి దూసుకెళ్లింది. తిరుపతిలోస్వామి వారి దర్శనం చేసుకొని 21 మంది 5 కార్లలో పూణేకు తిరుగు ప్రయాణమవుతుండగా సంకాపుర స్టేజీ సమీపంలో శుక్రవారం తెల్లవారు జామున ఓ కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకోవడంతో ఎవరూ గాయపడలేదు.

అధికలోడు వాహనాలు నడపొద్దు

మానవపాడు: అధికలోడుతో వెళ్తున్న వాహనలను శుక్రవారం మాజీ సర్పంచ్ నరసింహ, శ్రీకాంత్‌రెడ్డి, మురళీకృష్ణ, అయ్యన్న, వెంకట్రాముడు తదితరులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో అధిక లోడుతో వాహనాలు వెళ్లడం వల్ల రోడ్లు దెబ్బతింటుయన్నారు. ఉన్నతాధికారులు స్పందించి అధికలోడుతో వెళ్తున్న వాహనాలను దారి మళ్లించాలని కోరారు.



ఉండవెల్లిలో వరలక్ష్మి వ్రతంలో మహిళలు



వడ్డేపల్లిలో వరలక్ష్మి వ్రతం చేస్తున్న మహిళలు

వాయనాలిచ్చాం.. వరాలివ్వమ్మా

ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు



ఉండవెల్లిలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



కుచినెర్లలోని వరలక్ష్మి వ్రతం చేస్తున్న మహిళలు

కేటీదొడ్డి/శాంతినగర్/ఉండవెల్లి/గట్టు: శ్రావణ శుక్రవారం సందర్భంగా మండల కేంద్రంతో పాటు కుచినెర్ల, కేటీదొడ్డి, కొండాపురం, నందిన్నె, పాతపాలెం, గ్రామాల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో లక్ష్మీపూజలు చేశారు. పలు ఆలయాల్లో మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు.

■ వడ్డేపల్లి మున్సిపాలిటీ, శాంతి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో మహాలక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా తయారుచేసిన పిండివంటలను అమ్మవారికి నైవేద్యాలుగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించి మహిళలకు వాయినాలు ఇచ్చారు. మహిళలు కుంకుమార్చన పూజలు చేశారు.

■ ఉండవెల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రావణమాస పూజలు ఘనంగా నిర్వహించారు. సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేశారుర.



వేణిసోంపురంలో..

■ గట్టులోని భవానీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్దఎత్తున ఆలయానికి చేరుకొని కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు.

భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠాపనోత్సవం

అయిజ: మండలంలోని వేణిసోంపురం గ్రామంలో శుక్రవారం శివాలయంలో శివలింగ ప్రతిష్ఠతోపాటు ధ్వజస్తంభం, నవగ్రహ, వాల్మీకి, బొడ్రాయిలను ప్రతిష్ఠించారు. వేదమంత్రాలు పటిస్తూ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అదే విధంగా పట్టణ శివారులోని కట్టకింది తిమ్మప్ప స్వామి ఆలయంలో జాతర సందర్భంగా అర్చకులు స్వామివారికి అభిషేకాలు, హోమం, కల్యాణ వేడుకలు నిర్వహించారు.



గట్టు భవాని ఆలయంలో..

నిరంతర పోరాటాలతో ముందుకు



మాట్లాడుతున్న ఆంజనేయులు

అయిజ: సీపీఐ వంద సంవత్సరాలుగా ప్రజల సమస్యలపై ప్రభుత్వాలపై పోరాటం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు అన్నారు. సీపీఐ మహాసభల సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడారు. పెట్టుబడిదారి వ్యవస్థలో ధనవంతులకే తప్పా పేదలకు మేలు జరుగదన్నారు. పార్టీలో పనిచేసేవారికి ఓపిక, సహనం, త్యాగం, నిబద్ధత ఉండాలని పేర్కొన్నారు. అనంతరం సీపీఐ మండల కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బస్సు కారు ఢీ.. నలుగురికి గాయాలు



జాతీయ రహదారిపై దెబ్బతిన్న బస్సు



జాతీయ రహదారి పక్కకు దూసుకెళ్లిన కారు

ఉండవెల్లి: మండలంలోని ఉత్తర ఫీడ్స్ సమీపంలో జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి కర్నూలుకు వెళ్తున్న కారును ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో కారు ఒక్కసారిగా పంట పొలాల్లోకి దూసుకెళ్లిది. ప్రమాదంలో కారులో ఉన్న నలుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. బస్సులో ఉన్న ఆరుగురికి స్వల్ప గాయాలవడంతో చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు.

బస్సు.. డీసీఎం వాహనం ఢీ

మండలంలోని జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి కర్నూలు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బ్రేక్ పడకపోవడంతో ముందు ఉన్న డీసీఎం వాహనంపైకి దూసుకెళ్లింది. ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ కాలుకి స్వల్ప గాయమైంది. స్థానికులు తెలిపిన వివరాలు.. శుక్రవారం తెల్లవారుజామున టోల్‌గేట్ సమీపంలోని జాతీయ రహదారిపై వెళ్తున్న ఓ కారు నెమ్మదిగా వెళ్తున్న నేపథ్యంలో దాని వెనుక వస్తున్న డీసీఎం వాహనాలు ఆగాయి. ఈ క్రమంలో వెనుక వస్తున్న బస్సు డీసీఎం వాహనాన్ని ఢీ కొట్టగా రెండు డీసీఎం వాహనాలు ఒకదానికొకటి ఢీకొట్టుకున్నాయి. ప్రమాదంలో బస్సులో ఒకరికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని కర్నూలు ఆస్పత్రికి 108లో తరలించారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

ఏపీఎంగా బాధ్యతలు స్వీకరణ



మల్దకల్: మహిళా సమాఖ్య ఏపీఎంగా భీంసేన్‌నాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న నరహరి ఇటీవల బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో నాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళా సమాఖ్య సీసీలు, సంఘం అధ్యక్షులు, సభ్యులు స్వాగతం పలికారు.

తాత్కాలిక పాఠశాలల పరిశీలన



అయిజ: మండల కేంద్రంలోని దేవగనర్ కాలనీ, బుడుగజంగాల కాలనీలో తాత్కాలికంగా నిర్మిస్తున్న పాఠశాలల నిర్మాణాలను శుక్రవారం జిల్లా సెక్టోరియల్ అధికారి శాంతిరాజు, మండల విద్యాధికారి రాములు పరిశీలించారు. పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది ఉదయ్ కిరణ్, తిరుమలేష్, శ్రీనివాసులు, బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

అనుబంధానికి ప్రతీక రాఖీ



అయిజలో సామూహిక రక్షాబంధన్ కార్యక్రమంలో విద్యార్థులు

అయిజ: మండల కేంద్రంలోని ఆయా కళాశాలల్లో శుక్రవారం ఏబీవీపీ నాయకులు సామూహిక రక్షా బంధన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మాయిలు అబ్బాయిల చేతులకు రాఖీ కట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ఎఫ్‌డీ–సీఓ కన్వీనర్ వెంకటేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లోకేష్, పట్టణ సంయుక్త కార్యదర్శి నరేష్, కళామంచి కన్వీనర్ బలరాం, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీహరి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సామూహిక రక్షాబంధన్

ధరూరు: అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్ వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం సోదరీమణలు తమ అన్నాతమ్ముళ్లు రాఖీ కట్టి తమ ఆప్యాయతను చాటుకున్నారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చిన్నారులు రాఖీలు కట్టి స్వీట్లు పంచుకున్నారు.



ధరూరులో రాఖీలు కడుతున్న చిన్నారులు

రక్షా బంధన్ వేడుకలు

మల్దకల్: మండల రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

చిన్నారుల ఎదుగుదలపై ప్రభావం



మానవపాడు సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ జోషి శ్రీనివాస్‌శర్మ



ఇటిక్యాలలో సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న మండల వైద్యాధికారి రాధిక

ఇటిక్యాల: చిన్నారుల్లో ఎదుగుదలపై నులి పురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని మండల వైద్యాధికారి డాక్టర్ రాధిక అన్నారు. శుక్రవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉమ్మడి ఇటిక్యాల అంగన్‌వాడీ టీచర్లకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 11న నిర్వహించే జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా మొదటి సంవత్సరం నుంచి 19 ఏళ్లలోపు చిన్నారులందరకీ ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహణ

మానవపాడు: మండల కేంద్రంలో తహసీల్దార్ జోషి శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఈ నెల 11న డీ వార్మింగ్ డే సందర్భంగా సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 19 ఏళ్లలోపు చిన్నారులకు ఆల్బెంజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఎంపీడీఓ రాఘవ, డాక్టర్ హేమ మానస, ఎస్ఐ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అన్యాయాన్ని ప్రశ్నిస్తే కేసులా..?

గట్టు: అన్యాయాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని, ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నించడం మానుకోనని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు బలరాంనాయుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గట్టులో పంచాయతీ స్థలాన్ని రక్షించడంలో అధికారులు పూర్తిగా విఫలమైనట్లు ఆరోపించారు. గ్రామ పంచాయతీ పక్కనే పంచాయతీ స్థలాన్ని ఆక్రమించి నిర్మిస్తున్న నిర్మాణంపై ప్రశ్నించినందుకు కేసులు పెడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ అన్యాయం జరిగినా నడిగడ్డ హక్కుల పొరాట సమితి ప్రశ్నిస్తుందని తెలిపారు. కబ్జా దారులకు అధికారులు వత్తాసు పలకడం దారుణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకుడు వెంకట్రాములు, శివప్ప, హనుమంతు, ఆరగిద్ద నర్సింహులు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బలరాంనాయుడు

ఎన్నికల ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన



ఓటు వేసేందుకు క్యూలో నిలుచున్న విద్యార్థులు

ధరూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం పాఠశాలలో జీహెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానంగా మాక్ పోలింగ్, ఓట్ల లెక్కింపు, ప్రచారం, ఫలితాల ప్రకటన, మాక్ అసెంబ్లీ, ప్రమాణ స్వీకారం, జీరో అవర్, బిల్లు ప్రవేశ పెట్టడం, బిల్లు ఆమోదింప జేయడం, చట్టం తయారీ.. ఆమోదం తెలపడం వంటి అంశాలపై వివరించారు. ఎన్నికల ప్రక్రియ గురించి విద్యార్థులకు అవగాహన పెంచేందుకు మాక్ పోలింగ్ నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవేంద్ర, శ్రీహరి, వజన, విద్యార్థులు పాల్గొన్నారు.

క్షతగాత్రులను త్వరగా ఆస్పత్రులకు తరలించాలి

గద్వాల క్రైం/మల్దకల్: అత్యవసర సమయంలో క్షతగాత్రులను, రోగులను చికిత్స నిమిత్తం ఆస్పత్రులకు తరలించాలని, మెరుగైన వైద్యం అందేలా చూడాలని 108 అంబులెన్స్ సిబ్బందిన జిల్లా అధికారి రత్నమయ్య అన్నారు. శుక్రవారం జిల్లా ఆసుపత్రి, మల్దకల్ 108 సిబ్బందితో ఆయన మాట్లాడారు. జిల్లా పరిధిలోని సత్వర సేవలు, అత్యవసర సమయాల్లో రోగులను వైద్యుల వద్దకు తీసుకెళ్లడంలో 108 సిబ్బంది ఎంతో కృషి ఉందని, ఎట్టి పరిస్థితిల్లో నిర్లక్ష్యం లేకుండా అప్రమత్తంగా ఉంటూ నిరంతరం సేవలు అందించడం అందించాలన్నారు. ఆక్సిజన్, మెడికల్ ఎక్విప్‌మెంట్, మాత్రలు అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర పరిస్థితులలో 108కు కాల్ చేసిన వెంటనే 10నుంచి 15నిమిషాలలో సేవలందించేందుకు సిద్ధంగా ఉండాలని 108సిబ్బందికి సూచించారు. అనంతరం పలు రికార్డులను ఆయన పరిశీలించారు.



మల్దకల్‌లో 108 వాహనాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా అధికారి రత్నమయ్య

ప్రయాణికుల బాధలు పట్టవా..?

శాంతినగర్: ప్రయాణికుల పడుతున్న ఇబ్బందుల గురించి పాలకులకు పట్టడం లేదని కోయిల్‌దిన్నె గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వడ్డేపల్లి మండల పరిధిలోని కోయిల్‌దిన్నె శాంతినగర్ నుంచి 4 కిలోమీటర్లు ఉండగా ప్రధాన బీటీ రహదారి గుంతలమయమై ప్రయాణానికి నరకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నిత్యం వివిధ గ్రామాలకు, నేషనల్ హైవేకు ఈ దారి గుండా రైతులు, వ్యాపారులు ప్రయాణిస్తుంటారన్నారు. నిత్యం రద్దీగా ఉండే రహదారికి కనీసం మరమ్మతు కూడా చేయడం లేదని వాపోతున్నారు. వర్షాకాలం కావడంతో రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో నీరు నిలిచి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



గుంతలమయంగా కోయిల్‌దిన్నె రహదారి

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్య



ప్రొజెక్టర్‌తో విద్యా బోధన

- దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధి
- విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి

మల్దకల్: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు రాణిస్తున్నారు. దాతల సహకారం, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మండలంలోని అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దూసుకెళ్తోంది. కార్పొరేట్ పాఠశాలలకు ఏ మాత్రం తీసిపోని విధంగా పాఠశాలను తీర్చిదిద్దడంలో పదవీ విరమణ ఉపాధ్యాయులు, గ్రామస్తులు సాయపడుతున్నట్లు విద్యార్థులు, ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.



సైన్స్ ల్యాబ్‌లో విద్యార్థులు

దాతల సాయంతో మౌలిక వసతులు

పాఠశాలలో దాతల సాయంతో ప్రైవేటు విద్యా సంస్థల తరహాలోనే ప్రొజెక్టర్, కంప్యూటర్లతో విద్యా బోధన సాగిస్తున్నారు. గదుల్లో విద్యార్థులు కూర్చునేందుకు బెంచీలు, కుర్చీలు, శుద్ధజలం, గ్రంథాలయం, తరగతి గోడలపై దేశనాయకుల చిత్రపటాలు, పాఠశాలల గోడలపై రంగురంగుల చిత్రాలతో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్నారు. పాఠశాల పూర్వ హెచ్‌ఎం బీఎస్ రవి పదవీ విరమణ పొందిన పాఠశాల అభివృద్ధికి పాటుపడుతూనే ఉన్నారు. గతంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకొని ప్రశంసలు పొందినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

ఉత్తమంగా తీర్చిదిద్దుతాం



పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే తమ ప్రధాన లక్ష్యం. దాతల సహకారంతో పాఠశాలల మౌలిక వసతులు ఏర్పాటు చేశాం. మున్ముందు ఉత్తమ ఫలితాలు సాధిస్తాం.

– నరేష్, జీహెచ్‌ఎం, అమరవాయి

ఏటా పెరుగుతున్న ఉత్తీర్ణత

పదో తరగతి ఫలితాల్లో 2023లో 69 శాతం, 2024లో 71శాతం, 2025లో 88 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు జీహెచ్‌ఎం నరేష్ తెలిపారు. ప్రతి ఏటా ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. అదే విధంగా విద్యార్థుల అభ్యున్నతికి ట్రస్ట్ సభ్యులు, దాతలు, గ్రామస్తులు సాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా క్రీడల్లోనే జిల్లాస్థాయిలో బహుమతులు సాధించినట్లు ఉపాధ్యాయులు తెలియజేశారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349
గద్వాల కె.నీలాంజనుడు - 9642913894
అలంపూర్/అయిజ ఎన్.గోవర్ధన్ - 9948797122
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :
జబ్బార్ లాల్ : 9553955603